ప్రతి ఇంటా సంక్షేమ సిరుల పంట



అశేష జనవాహిని నడుమ పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

● ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ సిరుల పంట పండుతోందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజాసంక్షేమ పాదయాత్ర తాడిపత్రి మండలం కావేటిసముద్రం నుంచి సజ్జలదిన్నె మీదుగా ఆలూరు వరకు సాగింది. సజ్జలదిన్నె వద్ద వాల్మీకీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాజు ఎమ్మెల్యేను భారీ గజమాలతో సన్మానించారు. పెద్దవడుగూరు, తాడిపత్రి, యాడికి, పెద్దపప్పూరు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి సంక్షేమ పాదయాత్రకు సంఘీబావం తెలిపారు. ఆయా గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు హారతులిచ్చి పూలవర్షంతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సజ్జల దిన్నెలో ఏర్పాటుచేసిన బహిరంగసభలో మాట్లాడారు. నియోజక వర్గంలోని ఏగ్రామానికి వెళ్లినా జగనన్న పాలనమెచ్చి మళ్లీ సీఎంగా జగన్నన్నే రావాలని కోరుకుంటున్నారన్నారు. ప్రతి ఇంటికీ మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించుకున్నారన్నారు. 30 యేళ్లరాజకీయ అనుభవం అనిచెప్పికునే జేసీ సోదరులు ఇటీవల పలు గ్రామాల్లో పర్యటించినపుడు పలుచోట్ల జగనన్న స్టిక్కర్లచూసి జీర్ణించుకోలేక ఎక్కడ తమ ఉనికిని కోల్పోతామోనని ఆస్టిక్కర్లపైనే తమకార్యకర్తల ద్వారా చంద్రబాబు ఫొటోను అతికించారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 98 శాతానికిపైగా నెరవేర్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అనంతరం పాదయాత్రకు విచ్చేసిన ఆటో కార్మిలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే స్వయంగా ఆటోను తోలారు. వాహనమిత్ర పథకం ద్వారాఏటా రూ.10వేలు వస్తోందా అని కార్మికులను ప్రశించగా వారు సంతోషం వ్యక్తం చేశారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

అనంతరం వివిధ అనారోగ్య సమస్యలతో సొంత ఖర్చుతో ఆపరేషన్ చేయించుకున్న వివిధ మండలాలకు చెందిన ఆరుగురికి రూ.10.25 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సజ్జల దిన్నె రాజు, జెడ్పీటీసీ సభ్యురాలు కురుబ రమణమ్మ, ఎంపీపీ సరస్వతి, తాడిపత్రి మార్కెట్ యార్డు చైర్మన్ హరినాథ రెడ్డి, వైస్ చైర్మన్ ఓబులరెడ్డి, కావేటి సముద్రం పుల్లారెడ్డి, రమణారెడ్డి, శంకర్ రెడ్డి, ఎంపీటీసీ పవన్‌కుమార్ రెడ్డి, సజ్జలదిన్నె సర్పంచు నీరజ, ఆలూరు రామ చంద్రారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, సర్పంచు సుబ్బయ్య, కందిగోపుల మురళీప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతోనే పేదల అభ్యున్నతి



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

● ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పుట్లూరు: సంక్షేమ పథకాలతోనే పేదల అభ్యున్నతి సాధ్యమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శుక్రవారం శనగలగూడూరు, ఎస్.కొండేపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న చేపడుతున్న సంక్షేమ పథకాలతో పేదలకు ఎంతో లబ్ధి చేకూరుతోందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి గతంలో ఎన్నడూ లేని విధంగా సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశారన్నారు. పేదలకు అందుతున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేని దుష్టచతుష్టయం అసత్య ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. విద్యా వ్యవస్థలో జగనన్న తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పులతో పేద విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతవరణంలో చదువుకునే అవకాశం ఏర్పడిందన్నారు. నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తీర్చిదిద్దారన్నారు. అలాగే రైతులకు గ్రామాల్లోనే విత్తనాలు, ఎరువులు ఇవ్వడంతో పాటు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. ఆధికారం దక్కించుకోవడమే ధ్యేయంగా ఎన్ని పార్టీలు కలిసినా, ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న జగనన్నకే ప్రజల మద్దతు పుష్కలంగా ఉందన్నారు. అనంతరం గ్రామంలోని గడపగడపకూ వెళ్లి ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న లబ్ధిని వివరించారు. ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మూలి వెంకటరామిరెడ్డి, ఎంపీటీసీ భూమిరెడ్డి నాగార్జునరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు, న్యాయవాది భాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌లు జనార్దన్‌నాయుడు, మహేశ్వరెడ్డి, రవి, వైస్ సర్పంచ్ జయరామిరెడ్డి, నాయకులు మడుగుపల్లి నాగేశ్వరరెడ్డి, కందికాపుల శ్రీధర్‌రెడ్డి, శివారెడ్డి, రమణారెడ్డి, శేషు, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

చింతకుంట, కందిగోపుల గ్రామాల్లో శనివారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ యోగానందారెడ్డి తెలిపారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

క్లుప్తంగా

నెట్టికంటుడి సన్నిధిలో పత్తికొండ ఎమ్మెల్యే



తీర్థ ప్రసాదాలను అందజేస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్: కర్నూలు జిల్లా పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి శుక్రవారం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. వేకువజామునే ఆలయానికి చేరుకున్న ఆమెకు ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే శ్రీదేవి కుటుంబ సభ్యుల పేరున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు స్వామివారి పట్టువస్త్రాలు, తీర్థప్రసాదాలను ఆమెకు అందజేశారు.

108లో మహిళ ప్రసవం



శిశువును చూపుతున్న 108 సిబ్బంది

గుంతకల్లు రూరల్: నెలగొండ గ్రామానికి చెందిన మహిళ 108 వాహనంలో శిశువుకు జన్మనిచ్చింది. వివరాలు.. గ్రామానికి చెందిన రాజశేఖర్, స్వాతి దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉండగా, ప్రస్తుతం ఆమె 9 నెలల గర్భంతో ఉంది. శుక్రవారం ఉదయం ఉన్నట్టుండి స్వాతికి పురుటినొప్పులు ప్రారంభమయ్యాయి. ఆశావర్కర్ శివమ్మ 108 వాహనంలో ఆమెను గుంతకల్లు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లేందుకు యత్నించింది. పురుటినొప్పులు అధికం కావడంతో పైలట్ నాగరాజు, ఈఎంటీ అనిల్‌కుమార్ వాహనంలోనే సుఖ ప్రసవం చేశారు. అనంతరం ఆమెను గుంతకల్లు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

తెల్లసుద్ద తరలింపునకు అనుమతివ్వండి

పుట్లూరు: తెల్లసుద్ద పొలాలకు తరలించుకోవడానికి రైతులకు అనుమతి ఇవ్వాలని పలువురు రైతులు శుక్రవారం తహసీల్దార్ సుమతికి వినతి పత్రం అందించారు. ఎన్నో ఏళ్లుగా తెల్లసుద్దను రైతులు పొలాలకు తరలించుకుంటుండగా మైనింగ్ అధికారులకు ఫిర్యాదులు అందాయని జేసీబీ, ట్రాక్టర్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారన్నారు. అధికారులు స్పందించి వర్షాభావ పరిస్థితుల్లో పంటలు దెబ్బతినకుండా ఉండటానికి వినియోగించే తెల్లసుద్దను రైతులు పొలాలకు మాత్రమే తరలించుకునేలా అనుమతి ఇవ్వాలని కోరారు.

పైప్‌లైన్ లీకేజీలపై స్పందించండి

గుంతకల్లుటౌన్: తాగునీటి పైప్‌లైన్ల లీకేజీలపై సత్వరమే స్పందించాలని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని కసాపురం రోడ్‌లో జరుగుతున్న పైప్‌లైన్ మరమ్మతు పనులను కమిషనర్ పరిశీలించారు. ఏఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటాం



వివరాలు సేకరిస్తున్న అధికారులు

బుక్కరాయసముద్రం: పసులూరులో రెండు రోజుల అధికంగా అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడిన శివయ్య కుటుంబాన్ని తహసీల్దార్ మోహన్‌కుమార్, ఏఓ శ్యాం సుందర్‌రెడ్డి పరామర్శించారు. శివయ్య ఆత్మహత్యకు కారణాలను అతడి భార్య లక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. పిల్లలంతా 10 ఏళ్లలోపువారే. పిల్లలను ప్రభుత్వ హాస్టల్‌లో చేర్పించి మంచి చదువులు చెప్పిస్తామని అధికారులు లక్ష్మికి భరోసా ఇచ్చారు. మృతుడు శివయ్య ఆత్మహత్యపై నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపుతామన్నారు. ప్రభుత్వం ద్వారా శివయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించారు. సర్పంచ్ కల్పన, సెక్రటరీ రవికుమార్‌రెడ్డి, వీఆర్‌ఓ శిల్పా, వైఎస్సార్ సీపీ నేత చిన్నపరెడ్డి పాల్గొన్నారు.

నీలం సంజీవరెడ్డి జయంతి



జయంతిని నిర్వహిస్తున్న దృశ్యం

గార్లదిన్నె: కల్లూరులో శుక్రవారం మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు సంజీవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడు తూ ఉమ్మడి ఏపీ తొలి ముఖ్యమంత్రిగా, భారతదేశ రాష్ట్రపతిగా నీలం సంజీవరెడ్డి పని చేశారన్నారు. ఆయన జీవితం నుంచి యువత స్ఫూర్తి పొందాలని ఆకాంక్షించారు. ఏడీసీసీబీ మాజీ చైర్మన్ తరిమెల కోనారెడ్డి, నాయకులు రంగారెడ్డి, ఓబిరెడ్డి, జంబులదిన్నె సొసైటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, ఏకే నరసింహులు, బృందావన్ రామాంజనేయులు, చీమల కేశవయ్య, రవికుమార్, పెద్దన్న, సుబ్బిరెడ్డి, గట్టు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్‌పై యువకుల దాడి



గాయపడ్డ వలంటీర్ జగదీష్

గుంతకల్లు రూరల్: ఫీవర్ సర్వేచేస్తున్న వలంటీర్‌పై గుంతకల్లు మొదటివార్డుకు చెందిన నలుగురు యువకులు దాడి చేశారు. బాధితుడి వివరాల మేరకు.. వలంటీర్ జగదీష్ ఏఎన్‌ఎం సురేఖతో కలిసి గురువారం సాయంత్రం పట్టణంలోని మొదటివార్డులో ఫీవర్ సర్వే చేస్తున్నాడు. ఈక్రమంలో మారుతినగర్‌లో ఉంటున్న కృష్ణ అనే వ్యక్తి ఇంటివద్దకు వచ్చి అతడి వివరాలను సేకరించారు. ఆ సమయానికి క్రిష్ణ అందుబాటులో లేకపోవడంతో అతడి కుమారుడైన జనార్దన్‌తో దగ్గరలో ఎక్కడైనా ఉంటే తన తండ్రిని పిలుచుకురావాలని, వేలిముద్రలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీంతో జనార్దన్ ఒక్కసారిగా కోపోద్రిక్తుడై మీ సర్వే కోసం పని మీదవెళ్లిన మా నాన్నను తీసుకురావాలా అంటూ చిందులు వేశాడు. అతడికి సర్ది చెప్పే ప్రయత్నం చేసిన వినకపోవడంతో సర్వే సిబ్బంది వెనుతిరిగారు. కాగా గురువారం సాయంత్రం మొదటివార్డులో అటుగా వెళ్తున్న వలంటీర్ జగదీష్‌పై జనార్దన్ మరో ముగ్గురు యువకులతో కలిసి ఇనుప రాడ్డుతో దాడి చేశాడు. దాడిలో జగదీష్ తలకు తీవ్రగాయం కావడంతో ఆతడిని ఆసుపత్రిలో చేర్పించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గోపాలుడు తెలిపారు.

నేడు ప్రజా సంక్షేమ యాత్ర

తాడిపత్రి టౌన్: ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఆలూరు, వెలంకూరు, బోడాయిపల్లి, వీరాపురంలో ప్రజా సంక్షేమయాత్ర జరగనుంది. వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని వైఎస్సార్ సీపీ కార్యాలయ వర్గాలు కోరాయి.

నేడు వలంటీర్లకు పురస్కారాలు

గుంతకల్లుటౌన్: వార్డు వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని శనివారం ఉదయం 10 గంటలకు ఇందిరాగాంధీ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండిశేషన్న శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని 27వ వార్డు నుంచి 35 వార్డుల పరిధిలో పనిచేస్తున్న వలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర అవార్డులను ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయా వార్డుల పరిధిలోని వలంటీర్లు, కార్యదర్శులు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గుంతకల్లు రూరల్: వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ జాషువా కార్యదర్శులకు సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జాషువా పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గుంతకల్లు మండలంలోని 272 మంది వలంటీర్లు ఉండగా అందులో 174 మంది సేవామిత్ర, ఐదుగురు సేవారత్న అవార్డుకు ఎంపికయ్యారన్నారు. వీరికి ఈనెల 20న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పురస్కారాలు అందిస్తారన్నారు.

వలంటీర్ల సేవలు ప్రశంసనీయం



వలంటీర్లకు ప్రశంసాపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి టౌన్: వలంటీర్ల సేవల ప్రశంసనీయమని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. ఆలూరు గ్రామ సచివాలయంలో శుక్రవారం సాయంత్రం ఆలూరు, వెంకటరెడ్డిపల్లి, ఊరుచింతల, భోగసముద్రం గ్రామ సచివాలయ పరిధిలోని వలంటీర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డికి సేవా రత్న, మిగిలిన వారికి సేవామిత్ర పురస్కారాలు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వార్డు, గ్రామ సచివాలయ వ్యవస్థలో వలంటీర్ల పాత్ర మహోన్నతమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపట్టిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేయడంలో వలంటీర్లు ముందున్నారన్నారు. ఏపీ వాల్మీకి కార్పొరేషన్ డైరక్టర్ సజ్జలదిన్నెరాజు, తహసీల్దార్ మునివేలు, ఎంపీడీఓ రంగారావు, సర్పంచ్ సుబ్బయ్య, ఎంపీపీ సరస్వతి, నాయకులు ఆలూరు రామచంద్రారెడ్డి, రామేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి సిబ్బంది విధులకు డుమ్మా

● కరువైన ఉన్నతాధికారుల పర్యవేక్షణ



ఖాళీగా ఉన్న టెక్నికల్ అసిస్టెంట్ల కుర్చీలు

యల్లనూరు: నిత్యం విధుల్లో ఉంటూ ఉపాధి కూలీల సమస్యలను తీర్చుతూ వారికి అండగా నిలవాల్సిన క్షేత్రస్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వారు విధులకు ఎప్పుడు వస్తున్నారో.....ఎప్పుడు పోతున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. వివరాల్లో కెళితే. శుక్రవారం ఏపీఓ షబ్బీర్‌బాషా, టెక్నికల్ అసిస్టెంట్ అదిల్, కంప్యూటర్ ఆపరేటర్లు చంద్ర, సునీతలు విధుల్లో ఉన్నారు. ఇంకో కంప్యూటర్ ఆపరేటర్ గిరి(సెలవులో ఉన్నారు). ఈసీ బబ్లూ, మిగిలిన టెక్నికల్ అసిస్టెంట్లు విధులకు డుమ్మా కొట్టారు. వారంలో రెండులేక మూడురోజులు కార్యాలయానికి వస్తూ మమ అనిపిస్తున్ననట్లు విమర్శలున్నాయి. విధులకు హాజరైన రోజు హాజరుపట్టికలో రాని రోజుల సంతకాలను నింపుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉపాధి సిబ్బంది విధులకు రాకున్నా కొందరు అధికారులు పట్టించుకోవడం లేదనే ప్రచారం జరుగుతోంది. కొందరు రైతులు పండ్లమొక్కల దరఖాస్తుల సమయం కావడంతో టెక్నికల్ అసిస్టెంట్ల కోసం వచ్చి వెనుదిరిగి పోతున్నారు. ఈ విషయంపై తాడిపత్రి క్లస్టర్ ఏపీడీ వెంకటరత్నంను వివరణ కోరగా అందరూ టెక్నికల్ అసిస్టెంట్లు రోజూ క్షేత్రస్థాయిలో పనులు, మస్టరు తనిఖీ చేయడంతోపాటు ఎంబుక్ రికార్డు చేయాలని, కార్యాలయానికి హాజరుకావాలని పదేపదే చెబుతున్నామన్నారు తరచూ గైర్హాజరవుతున్న సిబ్బందిపై చర్యలకు జిల్లా ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని చెప్పుకొచ్చారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి



నాగన్న(ఫైల్)

గార్లదిన్నె: ఇల్లూరులో శుక్రవారం గుండె పోటుతో ఉపాధి కూలీ మృతి చెందాడు. గ్రామానికి చెందిన నాగన్న (60) ఉపాధి పనులకు వెళ్లాడు. పని ప్రదేశంలో ఉన్నఫలంగా కుప్పకూలాడు. తోటికూలీలు అతడిని వెంటనే పామిడి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు నిర్ధారించారు. ఉపాధి హామీ కింద అంత్యక్రియల కోసం రూ.2,500 మృతుడి కుటుంబానికి అందించినట్లు ఏపీఓ నాంచారమ్మ తెలిపారు.

మద్యం స్వాధీనం

యాడికి: మండల కేంద్రంలోని కోన రోడ్డులో శుక్రవారం కోనుప్పలపాడు గ్రామానికి చెందిన రంగస్వామి అరెస్ట్ చేసి 19 క్వార్టర్ల మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

మొక్కజొన్న పంట దగ్ధం

యాడికి: రాయలచెరువు గ్రామంలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో మొక్కజొన్నతోపాటు పైపులు దగ్ధమయ్యాయి. వివరాలు..గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత ఉలవల మధుసూదన్ నాయుడు పచ్చారుమేకలపల్లె రహదారిలోని తన పొలంలో మొక్కజొన్న కంకులు కోసి పొలంలోనే ఉంచాడు. శుక్రవారం సాయంత్రం సమీపంలోని ఓ రైతు మొక్కజొన్న సొప్పకు అగ్గి పెట్టాడు. దీంతో ఒక్కసారిగా అగ్గి మధుసూదనాయుడు పొలం గట్టుమీదికి వచ్చి మొక్కజొన్న కంకులతో పాటు పొలంలోని లాటరు, పైపులు కూడా అగ్గికి ఆహుతయ్యాయి. ఘటనలో రూ.5 లక్షల దాకా నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగేష్, రషీద్, ఉపేంద్ర గౌడ్ జిలాన్ పొలం వద్దకు వెళ్లి జరిగిన నష్టంపై ఆరా తీశారు.

బాల్యవివాహాలు నిర్మూలిద్దాం



మాట్లాడుతున్న ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి

పామిడి: బాల్య వివాహాలు నిర్మూలిద్దామని ఐసీడీఎస్ పీడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ బీఎస్ శ్రీదేవి పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీఓ సభాభవనంలో నిర్వహించిన బాల్యవివాహాల నిర్మూలన కమిటీ సమావేశంలో మాట్లాడారు. యువకులకు 21, యువతులకు 18 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలన్నారు. బాల్య వివాహాలు చేసిన తల్లిదండ్రుల తోపాటు సహకరించిన వారికి రెండేళ్ల జైలుతోపాటు రూ.లక్ష జరిమానా విధిస్తారన్నారు. తహసీల్దార్ ఆర్‌వీ సునితబాయి, గుత్తి ఐసీడీఎస్ సీడీపీఓ నాగమణి, ఎంఈఓ జయనాయక్, ఈఓఆర్డీ బీవీ శశికళ, వైస్ ఎంపీపీ కాయల మహేష్, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు మూలి నాగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలపై చొరవ చూపండి



ఎమ్మెల్యే వైవీఆర్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఏపీ జేఏసీ నాయకులు

గుంతకల్లు: ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చొరవ చూపాలని ఏపీ జేఏసీ నాయకులు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఏపీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆర్‌ఎన్.దివాకర్, అసోసియేట్ చైర్మన్ మల్లారాయుడు, రాష్ట్ర అధ్యక్షుడు ఖలందర్, ఉపాధ్యక్షుడు మహబూబ్‌బాషా, డివిజన్ ప్రెసిడెంట్ బి.రాము, ఏపీఎస్‌ఆర్‌టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు లోకేష్‌కుమార్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలా 1న జీతాలు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న 4 డీఏ అరియర్స్‌తోపాటు కొత్త రెండు డీఏలు, పీఆర్‌సీ అరియర్స్‌లను వెంటనే మంజురు చేయాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే వైవీఆర్ మాట్లాడుతూ సమస్యలను సీఎం జగన్ దృష్టికి తీసుకెళతానన్నారు.

సచివాలయాలతో ప్రజలకు మెరుగైన సేవలు



మాట్లాడుతున్న హార్టికల్చర్ అధికారి ఫజులున్నీషా బేగం

పుట్లూరు: గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తున్నట్లు ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందించాలని సూచించారు. తహసీల్దార్ సుమతి మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమం ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను 1902 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి పరిష్కరించుకోవాలని సూచించారు. ఎంపీడీఓ యోగానందరెడ్డి మాట్లాడుతూ వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా మండలంలో ఐదుగురికి సేవా రత్నా, 182 మందికి సేవా మిత్ర పురస్కారాలు అందించనున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ భూమిరెడ్డి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో చీనీ, దానిమ్మ తోటలు ఉన్న రైతుల నుంచి ప్రైవేట్ వ్యక్తులు పారితోషకాలు వస్తాయని డబ్బు వసూలు చేస్తున్నారని తెలిపారు. అయితే ఏ పథకం కింద రైతులకు పారితోషకాలు వస్తాయి, వారు రైతులకు చెబుతున్న మాటలు వాస్తవమేనా అని హార్టికల్చర్ అధికారి ఫజులున్నీషా బేగంను ప్రశ్నించారు. క్షేత్ర స్థాయిలో విచారించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా తవ్వుకోండి



ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్న దృశ్యం

యాడికి: డోలమైట్, బెరైటీస్ క్వారీల నిర్వాహకులు ప్రజలు, రైతులకు ఇబ్బంది కలిగించకుండా పనులు చేయించుకోవాలని డీఆర్వో గాయత్రి సూచించారు. చందన గ్రామ పరిధిలో 24.493 హెక్టార్ల డోలమైట్, బ్రైరైటీస్ తవ్వకానికి పఠాన్ టోపీఖాన్ కంపెనీ దరఖాస్తు చేసుకుంది. శుక్రవారం పర్యావరణ శాఖ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా డీఆర్‌ఓ మాట్లాడుతూ మైనింగ్ వల్ల దుమ్ము రేగకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు రోజూ నీరు చల్లించాలని క్వారీ నిర్వాహకుడు టోపీఖాన్‌కు సూచించారు. క్వారీలకు సమీపంలోని చందన, పచ్చారుమేకలపల్లె, కేశవరాయుని పేట, దైవాలమడుగు గ్రామాల అభివృద్ధితో పాటు ఆయా గ్రామాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని స్పష్టం చేశారు. పనులు చేసేటప్పుడు భద్రతా చర్యలతో పాటు నిబంధనలు కచ్చితంగా పాటించాలని చెప్పారు. కాలుష్యనియంత్రణాధికారి శంకర్‌రావు, మైనింగ్ ఏడీ నాగయ్య, తహసీల్దార్ అలెగ్జాండర్, ఆర్‌ఐ ఆనందబాబు ఆచారి, వీఆర్వో రమేష్, పంచాయతీ కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

బడుగుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం



సమస్యలు అడిగి తెలుసుకుంటున్న వైఎస్సార్ సీపీ యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి టౌన్ : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తనయుడు, యువ నేత కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణం 11వ వార్డులోని పోరాట కాలనీలో శుక్రవారం సాయంత్రం జన చైతన్యయాత్ర కార్యక్రమం జరిగింది. వార్డు నాయకులు వరదలయ్య, ప్రసాద్, బషీర్, రామకృష్ణ, కిట్టుతో కలసి హర్షవర్ధన్‌రెడ్డి ఇంటింటికీ వెళ్లి అవ్వాతాత, అక్క చెల్లెమ్మలంటూ ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత సచివాలయ వార్డు సెక్రటరీలు, వలంటీర్లను ఆదేశించారు. అనంతరం హర్ష మాట్లాడుతూ కులమత, వర్గ, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం జగనన్నదేనన్నారు. ఆయన వెంట కౌన్సిలర్లు ఆకుల చిన్ననాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్ డీవీ కుమార్, రంగనాథరెడ్డి, బాబు, నాయకులు గణేష్, బాబా, రామచంద్ర, షబీర్, బషీర్, మనోజ్ కాశీ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సుందరయ్య ఆశయ సాధనకు కృషి

గుంతకల్లుటౌన్: పేదప్రజల పక్షాన అలుపెరగని పోరాటాలు చేసిన కమ్యూనిస్టు నేత పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేస్తామని కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి జగ్గిలి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం సంతోష్‌నగర్‌లో పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాలనీవాసులకు పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు.

గుత్తి: పట్టణంలోని జడ్ వీరారెడ్డి కాలనీలో శుక్రవారం కమ్యూనిస్ట్ నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సభ నిర్వహించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు నిర్మల, నాయకులు సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు పుచ్చలపల్లి సేవలను కొనియాడారు. సీపీఎం మండల కార్యదర్శి రామకృష్ణ, నాయకులు రేణుక, మున్నీ, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన

పెద్దవడుగూరు : తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం అటవీ సెక్షన్ అధికారులు ఫ్లొరెన్స్, దీపా ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఎస్‌డీటీ వెంకటేశ్వరమ్మ, వీఆర్వోలు సుదర్శన్‌రెడ్డి, సుంకన్న, అనిల్, సుమంత్ అండ్ రూరల్ అగ్రికల్చర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

దొంగల ఆచూకీ కోసం ముమ్మర గాలింపు

గుత్తి: పట్టణంలోని బీసీ కాలనీలో ఉన్న షేక్ బాషా ఇంటిలో బుధవారం అర్ధరాత్రి తర్వాత చోరీ జరిగిన విషయం విదితమే. గుర్తు తెలియని దొంగలు సినీ ఫక్కీలో మిద్దెపై నిద్రిస్తున్న షేక్‌బాషా తల దిండు కింద ఉన్న ఇంటి తాళాలు తీసుకుని దర్జాగా తలుపులు తెరిచి ఇంటిలో ఉన్న సుమారు రూ.1 లక్ష విలువైన సిగరెట్లు, ఇంటి పక్కనే పార్క్ చేసిన వ్యాగనర్ కారును ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సీఐ వెంకటరామిరెడ్డి, ఎస్ఐలు శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి, ఏఎస్ఐలు నాగమాణిక్యం, ఆజాద్, రామచంద్రారెడ్డి తదితరులు చోరీ జరిగిన ఇంటిని పరిశీలించారు. కారు ఎత్తుకెళుతున్న దృశ్యం సీసీటీవీ ఫుటేజీలో రికార్డయింది. దొంగల ఆచూకీ కోసం పోలీసులు ముమ్మరంగా గాలించారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని సీఐ తెలిపారు.

ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

తాడిపత్రి టౌన్: రావివెంకటాంపల్లి సమీపంలోని రబ్బర్ టైర్స్ షెర్డింగ్ పరిశ్రమలో శుక్రవారం సాయంత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. టైర్లకు నిప్పు అంటుకోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. తాడిపత్రి, అనంతపురం, ఉరవకొండకు చెందిన ఐదు ఫైరింజన్లు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తాడిపత్రి ఫైర్‌ఆఫీసర్ మోహన్‌బాబు తెలిపారు. పాత టైర్లు, యంత్రాలు పూర్తి దెబ్బతిన్నాయని, నష్టం వివరాలు తెలియాల్సి ఉందని ఆయన తెలిపారు.

విద్యా కానుక కిట్ల పరిశీలన

పెద్దవడుగూరు : స్థానిక జెడ్పీ ఉన్నతపాఠశాలలో శుక్రవారం ప్రత్యేక అధికారిణి శోభారాణి విద్యా కానుక కిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యా కానుక కిట్లు నాణ్యతగా ఉన్నాయా లేదా అని ఎంఈఓ రాముడును అడిగి తెలుసుకున్నారు. అనంతరం రేషన్‌షాపు– 3 ను తనిఖీ చేశారు.